స్థానికులకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఉర్సు శివాంజనేయ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శోభాయాత్ర

చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలో దహనమవుతున్న రావణుడి ప్రతిమ

చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలో సాంస్కృతిక కార్యక్రమాలు

కాజీపేటలోని ఆలయంలో శమీ పూజ నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

మానుకోట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజ చేస్తున్న ఎస్పీ కుటుంబ సభ్యులు

జయగిరిలో దుర్గామాత శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న భక్తులు

కురవి వీరభద్రుడి ఆలయంలో పోటెత్తిన భక్తజనం

హనుమకొండ పద్మాక్షి గుట్ట వద్ద రామ్‌లీల కార్యక్రమానికి హాజరైన ప్రజలు

జిగేల్.. జిగేల్

మిన్నంటిన దసరా వేడుకలు

- అట్టహాసంగా సాగిన రామ్‌లీల.. పలుచోట్ల 'రావణాసుర' దహనం.. ఆకాశంలో తారాజువ్వల కనువిందు.. అలరించిన కళాకారుల ఆటపాటలు
- జనంతో కిక్కిరిసిన మైదానాలు.. ఆలయాల్లో జమ్మి చెట్లకు, ఆయుధ పూజలు.. వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర.. దేవీనవరాత్రోత్సవాలు పరిసమాప్తం

ఉర్సు రంగలీల మైదానంలో రిమోట్‌తో రావణ ప్రతిను కాలుస్తున్న ఎమ్మెల్సీ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ఉర్సు రంగలీల మైదానంలో జన సందోహం

నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 24: ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో జమ్మి చెట్ల వద్ద పూజలు చేసి, జమ్మి ఆకును ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకుని అలయ్‌బలయ్ తీసుకున్నారు. పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజలు నిర్వహించారు. వర్ధన్నపేటలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జమ్మి చెట్టుకు పూజలు చేశారు. తొర్రూరులో రామ్‌లీలాను ప్రారంభించారు. వరంగల్‌లోని ఉర్సు రంగలీల, కొత్తవాడ తోట మైదానం, మట్టెకోట తూర్పు ద్వారం వద్ద, చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఏర్పాటు చేసిన రామ్‌లీల కార్యక్రమంలో ఎమ్మెల్సీ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ పసునూరి దయాకర్ తదితరులు పాల్గొని వేడుకలను తిలకించారు. భారీ రావణాసురుడి ప్రతిమను వివిధ రకాల పటాకులతో దహనం చేయడం ప్రతి ఒక్కరినీ అలరించింది. ఆకాశంలోకి దూసుకెళ్లిన రంగురంగుల పటాకులు కనువిందు చేశాయి. రంగకాయిపేటలోని మహాంకాళి గుడి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి రావణుడి ప్రతిమకు నిప్పంటించారు. హనుమకొండ పద్మాక్షి కాలనీలో ఏర్పాటు చేసిన రామ్‌లీలా కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కాజీపేటలోని బాపూజీనగర్ పోచమ్మగుడి ప్రాంగణంలో స్నేహ యూత్, లెవన్ స్టార్‌ల ఆధ్వర్యంలో రావణాసురుడి ప్రతిమలను దహనం చేశారు. నర్సంపేటలోని అంగడి ప్రాంతంలో భారీ రావణుడి ప్రతిమను దహనం చేశారు. వర్ధన్నపేట, ఇల్లంద, సంగెం మండలం మొండ్రాయి, ములుగు, ఏటూరునాగారం, కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు తదితర మండలాల్లో దసరా వేడుకలు అంబరాన్నంటాయి. కాగా, జనగామలో మంగళవారం రామ్‌లీలా కార్యక్రమం నిర్వహించగా, బతుకమ్మకుంట జనసంద్రమైంది.

చెప్పుకోండి

1. సౌర వ్యవస్థలో అత్యంత బరువైన గ్రహం ఏది?
2. భారతదేశంలో అతిపెద్ద పరిశ్రమ ఏది?
3. భారతరత్న పొందిన మొదటి భారతీయ మహిళ ఎవరు?

చదవండి

కింది ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Friendly

Ex : End

నేర్చుకోండి

కష్టాలు అనుభవించాక వచ్చే విజయాలు ఎంతో తృప్తినిస్తాయి.

• ఏపీజే అబ్దుల్ కలాం



ఒంగ్ ట్విస్టర్స్

Pad kid poured curd pulled cod.

ఉత్తమ విద్యార్థి

కథ

సమావేశం ఏర్పాటుచేశాడు. ''ఈ ఏడాది ఇద్దరు విద్యార్థులూ సమానంగా మార్కులు తెచ్చుకున్నారు. వారిలో ఎవరికి 'ఉత్తమ విద్యార్థి పురస్కారం' ఇవ్వాలనే విషయంపై ఒక నిర్ణయానికి వచ్చాను. అది ఏమిటంటే.. ఒక వారం రోజులు ఇద్దరు విద్యార్థులూ కూడా ఉదయం పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు నీళ్లు పోయాలి. మధ్యాహ్నం వృద్ధాశ్రమంలో భోజన సేవలో పాల్గొనాలి. సాయంత్రం గ్రంథాలయాన్ని సందర్శించాలి. ఈ మూడు పనులూ క్రమం తప్పకుండా చేసిన వారిని 'ఉత్తమ విద్యార్థి'గా ఎంపిక చేద్దాం. ఈ విషయం వారి తల్లిదండ్రులకూ తెలియచేస్తాను!'' అన్నాడు. దానికి అందరూ ఏకీభవించారు. మాధవరావు ఈ విషయాన్ని రాజు, రాములో పాటు వారి తల్లిదండ్రులకు తెలియ చేశాడు. వారం గడిచింది. ఆ తర్వాత, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేశాడు మాధవరావు. ''మనం అనుకున్నట్టుగానే ఆ ఇద్దరు విద్యార్థులు మూడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే, రాము మాత్రమే ఉత్తమ విద్యార్థి పురస్కారానికి అర్హత సాధించాడు!'' అని ప్రకటించాడు. ''ఇద్దరూ హాజరైతే.. రాము ఒక్కడే ఎలా అర్హత సాధించాడు సార్?'' కుతూహలంగా అడిగారు టీచర్లంతా. ''నేను మారువేషంలో ఇద్దరినీ ప్రత్యక్షంగా పరిశీలించి ఈ నిర్ణయానికి వచ్చాను. మొదటగా వారంరోజులపాటు ఉదయంపూట తోట మాలి వేషంలో ప్రకృతి వనానికి వెళ్లాను. అక్కడ రాజు కాసేపు ఆటలు ఆడుకున్నాడు. రాము మాత్రం శ్రద్ధగా మొక్కలకు నీళ్ల పోశాడు. మధ్యాహ్నం వృద్ధుడి వేషంలో వృద్ధాశ్రమానికి వెళ్లాను. అక్కడ భోజనాల మధ్యలో కూర్చున్నాను. రాజు పిచ్చాపాటి మాటలతో గడిపాడు. రాము మాత్రం వృద్ధులకు భోజనాలు పెడుతూ, వారితో ప్రేమగా మాట్లాడుతూ గడిపాడు. సాయంత్రం అటెండర్ వేషంలో గ్రంథాలయానికి వెళ్లాను. రాజు సినిమా పత్రికలు చూస్తూ గడిపాడు. రాము మాత్రం విజ్ఞాన గ్రంథాలు చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. బట్టీ పట్టి మార్కులు తెచ్చుకోవడం తెలివితేటలకు, విలువలకు కొలమానం కాదు. వృద్ధుల పట్ల ప్రేమ, పర్యావరణంపై బాధ్యత, పుస్తకాల్లోని సమాచారాన్ని విజ్ఞానం కోసం ఉపయోగించుకోవాలనే ఉత్సుకత.. ప్రతి విద్యార్థికీ ఉండాలి. అవి రాములో స్పష్టంగానే ఉన్నాయని నేను ప్రత్యక్షంగా గమనించాను. కాబట్టి, ఈ ఏడాది రామును 'మన పాఠశాల ఉత్తమ విద్యార్థి'గా ప్రకటిస్తున్నాను'' అని మాధవరావు చిరునవ్వుతో చెప్పగానే.. ఉపాధ్యాయులంతా చప్పట్లు కొట్టారు.

• కయ్యూరు బాలసుబ్రమణ్యం

కనుక్కోండి

కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి



ఆ ఎలుగుబంటి



జవాబులు

1. ఇ, 2. ఇ, 3. ఎ

BARREL : ఖచ్చితంగా

చిట్టి ప్రశ్నలు

డి. శ్రీవర్ష
నంగునూర్

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా:
zindagi@ntnews.com